ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.06.2024                                        సమయం: 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ     రేపు రాష్ట్రపతి భవన్ లో మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు.

2. నల్గొండ-ఖమ్మం-వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించారు.

3. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో బత్తిని గౌడ్ సోదరుల చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఈ రోజు ప్రారంభం అయింది.

4. ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము     , ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

5. రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయని   , ఈరోజు నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PM OATH CEREMONY**

బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ రేపు సాయంత్రం 7.15 గంటలకు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి     , ఆయన మంత్రివర్గ సహచరులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఎన్.డి.ఏ నాయకులు నిన్న రాష్ట్రపతిని కలుసుకొని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని

ప్రతిపాదించారు. నిన్న సాయంత్రం రాష్ట్రపతిని కలిసిన అనంతరం నరేంద్రమోదీ మాట్లాడుతూ... అభివృద్ధే లక్ష్యంగా సాగే శక్తివంతమైన ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. రేపు జరగబోయే ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారానికి వివిధ దేశాధినేతలు హాజరవనున్నారు.

NSD

**MLC- MALLANNA**

నల్గొండ-ఖమ్మం- వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మూడ్రోజులపాటు ఉతంఠగా జరిగిన ఓట్ల లెకింపులో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలో రెండో స్థానంలో ఉన్న బిఆర్ఎస్ అబ్యర్థి రాకేశ్‌రెడ్డి ఎలిమినేషన్‌తో మల్లన్న విజయం సాధించారు. తొలిప్రాధాన్యత ఓటులో ఎవరు గెలుపుకోటా సాధించక పోవడంతో 6వతేది సాయంత్రం నుంచి ఎలిమినేషన్ పద్దతిలో ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొత్తం 52మందిలో 51మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు. ఈ స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి జనగాం ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో ఉపఎన్నిక జరిగింది. ఎమ్మెల్సీ గా ఎన్నికైన మల్లన్నకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

PTC, NALGONDA

**CWC-CM**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూ ఢిల్లీలో ఈరోజు జరగనున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పార్టీ అగ్రనేతలతో సమావేశమై రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ , నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. లోక్ సభ ఎన్నికల ఫలితాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు.

Desk

**CHEPA PRASADAM**

మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ , హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ సహా పలువురు ప్రముఖులు ప్రారంభ కార్యక్రమంలో చేప ప్రసాదం స్వీకరించారు. మృగశిర కార్తె మొదటి రోజు బత్తిన కుటుంబ సభ్యులు పంపిణీ చేశే చేప ప్రాసదం తీసుకుంటే, ఆరోగ్యం బావుటుందనీ, ముఖ్యంగా ఆస్త్మా వ్యాధి పీడితులు భావిస్తారు. కాగా చేప ప్రసాదాన్ని స్వీకరించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు ఎక్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకుంటుండటంతో... అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గ్రౌండ్స్ లో బారికేడ్స్ , నీడ ఏర్పాటు , తాగునీటి సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను కల్పించారు. కాగా , ఈ రోజు , రేపు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ అంక్షలు విధించారు.

---MSL

**SIRICILLA URBAN BANK**

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా రాపెల్లి లక్ష్మీ నారాయణ , వైస్ చైర్మన్ గా అడ్డగట్ల మురళిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో 12 డివిజన్ లలో గెలుపొందిన డైరెక్టర్లతో ఎన్నికల అధికారి రామ కృష్ణ సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ , వైస్ చైర్మన్ల ఎన్నిక నిర్వహించారు. హాజరైన 12 మంది డైరెక్టర్లలో పత్తిపాక సురేశ్ , చొప్పదండి ప్రమోద్ రిజిస్టర్లో సంతకం చేయకుండానే బయటికి వెళ్లిపోగా , ఇతరులెవరూ నామినేషన్ వేయకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవమైందని రామకృష్ణ పేర్కొన్నారు.

PTC, SIRICILLA

**TEACHERS**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు , పదోన్నతుల ప్రక్రియ ఈ రోజు నుంచి ప్రారంభమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందే అవకాశాలు ఉన్నాయి.

Desk

**REV. NEW PM PRESIDENT** : బిజెపి సీనియర్ నేత నరేంద్రమోదీ వరుసగా 3వ సారి ప్రధానమంత్రి పదవి చేపట్టనున్నారు. నిన్న సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమై ప్రభుత్వ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. దీంతో ఆయనకు ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించారు. రేపు సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. రాత్రి 7.15 గంటలకు రాష్ట్రపతి నరేంద్ర మోదీతో పాటు ఆయన మంత్రివర్గ సహచరులతో ప్రమాణం చేయిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్ వెలుపల మాట్లాడుతూ, ఎన్‌డిఎ 3వసారి బలమైన , స్థిరమైన , వృద్ధి ఆధారిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రపతి తనను ప్రధానమంత్రిగా నియమించారని చెప్పారు. అంతకుముందు , బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రతినిధి బృందం కూడా రాష్ట్రపతిని కలుసుకొని బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నరేంద్రమోదీని ఎన్నుకున్నట్లు పేర్కొంటూ లేఖను సమర్పించింది. ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మద్దతు లేఖలను కూడా రాష్ట్రపతికి అందజేశారు. కాగా నిన్న ఉదయం NDA పార్లమెంటరీ పార్టీ తమ నాయకుడిగా నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. న్యూఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో , బిజెపి సీనియర్ నాయకుడు , కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , మోదీని ఎన్‌డిఎ నాయకుడిగా ఎన్నుకోవడానికి ప్రతిపాదన చేశారు. దీనికి అన్ని ఎన్‌డిఎ మిత్రపక్షాల నాయకులు మద్దతు ఇచ్చారు. లోక్‌సభలో BJP నాయకుడిగా , BJP పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా కూడా ఆయన ఎన్నికయ్యారు. బిజెపి సీనియర్ నేతలు అమిత్ షా , నితిన్ గడ్కరీలు ఈ ప్రతిపాదనను సమర్థించారు. గత పదేళ్లలో నరేంద్రమోదీ దార్శనికతతో కూడిన ఎన్డీయే

ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం అద్భుతమైన ప్రగతిని, పరివర్తనను చూసిందని ఆయన అన్నారు. భారతదేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని , అదే నరేంద్ర మోదీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ప్రధానమంత్రి మోదీకి మద్దతు తెలుపుతూ బీహార్ ముఖ్యమంత్రి , జేడీ(యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్ - నరేంద్రమోదీ నాయకత్వంలో కలిసి పని చేస్తామని చెప్పారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి, శివసేన (షిండే గ్రూపు) నాయకుడు ఏక్‌నాథ్ షిండే , ఎల్‌జేపీ (ఆర్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఎన్సీపీ నేత అజిత్ పవార్ , జనసేన అధినేత పవన్ కల్యాణ్, అప్నాదళ్ (ఎస్) నేత అనుప్రియా పటేల్, జేడీ(ఎస్)నేత హెచ్‌డీ కుమారస్వామి కూడా మద్దతు పలికారు

**GROUP-2**

రాష్ట్రంలో రేపు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కోసం అధికారులు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని , అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు తెలిపారు. 10 గంటల తర్వాత వచ్చే వారిని పరీక్ష రాసేందుకు అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

Desk

**Group 1 NLG**

గ్రూప్-1 పిలిమినరీ పరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16 వేల 899 మంది అభ్యర్థుల కోసం 47 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలను రెండు రీజినల్ సెంటర్స్ గా విభజించామని పేర్కొన్నారు.

PTC, NLG

**HOME SURVEY**

పెరుగుతున్న ప్రజల తాగునీటి అవసరాల కోసం మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ల పై ఇంటింటి సర్వే నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై పటాన్చెరు , సంగారెడ్డి,అందోల్ నియోజకవర్గ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

SANGAREDDY, PTC

**OU**

ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని ఆంధ్ర మహిళా సభ కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ లో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. బీఏ కర్ణాటక సంగీతం, ఎంఏ కర్ణాటక సంగీతం , వీణ, వాయిస్ ఓవర్, యాక్టింగ్, ఎడిటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర కోర్సుల్లో చేరేందుకు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

Desk

**INTER ALERT**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డు గుర్తింపు ఉన్న కాలేజీల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా కోరారు. గుర్తింపు లేని పాఠశాలల్లో చేర్పిస్తే పరీక్ష రాసేందుకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. tgbie.cgg.gov.in వెబ్.సైట్ లో గుర్తింపు గల కళాశాలల జాబితాను అందుబాటులో ఉంచామని కార్యదర్శి తెలిపారు.

Desk

**RAMOJI RAO**

ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , సంతాపం వ్యక్తం చేశారు. మీడియా , సినిమా పరిశ్రమలకు రామోజీరావు అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్రపతి పేర్కొన్నారు. పాత్రికేయ , సినీరంగంపై రామోజీరావు చెరగని ముద్ర వేశారని, రామోజీరావుతో మాట్లాడే అవకాశం తనకు ఎన్నోసార్లు దక్కిందని సామాజిక మధ్యమం 'ఎక్స్' లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. తెలుగు పత్రిక , మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు.

తెలంగాణ గవర్నర్ సీపీ రాధా కృష్ణ, హరియాణ గవర్నర్ బండారు దత్తేత్రాయ, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, సిపిఐ(యం) పధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు , నాయకుడు హరీశ్ రావు , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి , బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ , బీజేపీ శాసనపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి , తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి , దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిరంజీవి , బాలకృష్ణ, ఎన్టీఆర్, రజనీకాంత్, రాజమౌళి, కీరవాణి, మోహన్ బాబు , అశ్వనీదత్ తదితర సిని ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

Desk

**RAMOJI PROFILE**

హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామోజీరావు ఈ తెల్లవారుజామున తుది శ్వాస విడి చారు. 1974లో విశాఖపట్టణంలో ఈనాడు దినపత్రిక ప్రారంభించిన రామోజీరావు, తెలుగు జర్నలిజంలో వినూత్న మార్పులకు స్వీకారం చుట్టారు. తర్వాత సితార సినీ పత్రిక , ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా రంగంలో అంచెలంచలుగా ఎదిగారు. సినిమా నిర్మాతగా కుటుంబ కథా చిత్రాలతో

ఆకట్టుకున్న రామోజీరావు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించి , సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా అన్ని వసతులు కల్పించారు. ఆయన అందిచిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 2016లో భారత ప్రభుత్వం రామోజీరావుని పద్మవిభూషన్ పురస్కారంతో గౌరవించింది.

Desk

**WEATHER**

రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయని , ఈ రోజు నుంచి నాలుగు రోజుల పాటు తెలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉరుములు, మెరుపులు సహా , గంటకు 40 కిలోమీటర్ల వరకు ఈదరు గాలులు వీస్తాయని , ఆదిలాబాద్, కొమరంభం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లా , కరీంనగర్, పెద్దపల్లి , జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా , నిన్న దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది.

PN

**MEE SEVA**

మీసేవ కేంద్రాలు అధిక రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా మేనేజర్ రాజ్ కుమార్ హెచ్చరించారు. మీ సేవ కేంద్రాలలో అధిక రుసుము వసూలు చేస్తున్నారని అందిన ఫిర్యాదుల దృష్ట్యా వరంగల్ జిల్లా కలెక్టర్ ఈ ప్రావీణ్య ఆదేశాల ప్రకారం ఆయన మీసేవ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.

PTC, WARANGAL